క్లుప్తంగా

నీటి పొదుపు అందరి బాధ్యత



క్రిష్ణదొడ్డిలో బోరుబావిని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

సి.బెళగల్: వేసవి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి నిపొదుపుగా వాడుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బోరుబావులు, తాగునీటి ట్యాంకులను ఆయన పరిశీలించారు. క్రిష్ణదొడ్డి కొండపై ఉన్న బోరుబావిని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

గడ్డివాములు దగ్ధం

గూడూరురూరల్: మండల పరిధిలోని వై.ఖానాపురంలో మంగళవారం రాత్రి రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు ఉప్పరి కృష్ణకు చెందిన గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది.గమనించిన స్థానికులు కోడుమూరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే పూర్తిగా దగ్ధమయ్యాయి. రూ.2 లక్ష ల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు కృష్ణ తెలిపారు.

ఆర్జీఎంలో అమోఘ 2కే 24 ప్రారంభం



మాట్లాడుతున్న ప్రోగ్రామర్ నరేష్ బిల్లా

పాణ్యం: మండలంలోని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సాంకేతిక సదస్సు అమోఘ 2 కే 24 ప్రారంభమైంది. సీఎస్ఈ అండ్ బీఎస్ఏఐఎంఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వివిధ కళాశాలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు 26 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ డిల్ టెక్నాలజీస్ సీనియర్ ప్రోగ్రామర్ నరేష్ బిల్లా పాల్గొన్నారు. సదస్సులో 60 మంది సాంకేతిక పేపర్లు ప్రదర్శించారని కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. సదస్సులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. హెచ్ఓడీ భాస్కరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కమనీయం.. మాధవుని కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కోడుమూరు రూరల్: కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ మాధవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెలవారుజామున స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మాధవస్వామి తరపున ఎర్రగుడి వాసులు, అమ్మవార్ల తరపున గోరంట్ల వాసులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. ఆలయ పండితులు ఆగమశాస్త్రప్రకారం కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు స్థానిక భక్తులతో పాటు జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా తరలివచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఈఓ గుర్రెడ్డి, వేద పండితులు వందవాసి రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకటరమణ, రమణమూర్తి, వెంకట్రామయ్య, రాజేష్, పద్మానాభ ఆచారి పాల్గొన్నారు.

ఘనంగా గరుడోత్సవం

కల్యాణోత్సవం అనంతరం ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఆశీనులను చేసి డప్పువాయిద్యాలు, మేళతాళాల మధ్య గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



గరుడవాహనంపై విహరిస్తున్న మాధవుడు

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కోడుమూరు :సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఈనెల 29న కోడుమూరు నియోజకవర్గంలోని వర్కూరు వద్ద ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 29న ఎమ్మిగనూరులో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభకు కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



వర్కూరులో స్థలాన్ని పరిశీలిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

సీఎం బస ప్రాంతం పరిశీలన

గూడూరు రూరల్: మండల పరిధిలోని పెంచికలపాడులో గురువారం రాత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస చేయనుండడంతో కర్నూలు ఎస్పీ కృష్ణకాంత్ బుధవారం స్థలాన్ని పరిశీలించారు. సీఎం జగన్ శుక్రవారం ఎమ్మిగనూరులో మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేయనున్నారు. సీఎం పర్యటన నిమిత్తం బందోబస్తు నిర్వహణ కోసం బస చేసే ప్రదేశాన్ని ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు డీఎస్పీ విజయశేఖర్, సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ శ్రీనివాసులు ఉన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

● ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 32వ వార్డులోని ముజఫర్‌నగర్, సుందరయ్యనగర్‌లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు కూటమి కట్టారన్నారు. అలాంటి నాయకుడికి, పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. తాము 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశామన్నారు. నవరత్నాల పథకాలతో పేదల జీవితాలు బాగుపడ్డాయన్నారు. కుల మతాలు, రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనలో పేద ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీ సిఫారస్సులతో పాటు నాయకుల అండదండలు ఉండాలన్నారు. ఇప్పుడు ఎక్కడా ఆ పరిస్థితి లేదని సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పథకాలు వస్తున్నాయన్నారు. మరింత మంచి చేసేందుకు వచ్చే ఎన్నికల్లో పాణ్యం ఎమ్మెల్యేగా మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వార్డులోని స్థానిక నాయకులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి వర్కూరులో ఉరుసు



కోడుమూరు రూరల్: మండలంలోని వర్కూరు లో ఉన్న శ్రీసద్గురు ఖాజాహుసేన్‌దాస్ 61వ ఉరుసు గురువారం నుంచి ప్రారంభంకానుంది. ఉత్సవాల్లో భాగంగా గురువారం గంధం, శుక్రవారం ఉరుసు, శనివారం కిస్తీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా పీఠాధిపతి సద్గురు ఖాజా సుభహాన్ హుసేన్‌దాస్ తెలిపారు. దర్గాకు వచ్చే భక్తులకు దాతల సహకారంతో అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

పారదర్శక పాలనకు పట్టం కట్టండి

పాణ్యం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ పారదర్శక పాలన చేస్తున్న వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని, పాణ్యంలో మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, కుమార్తె మాధవీలతరెడ్డి అన్నారు. బుధవారం పాణ్యంలోని ఎస్ఆర్‌బీసీ, బస్టాండ్, బీసీకాలనీ, అయ్యపురెడ్డి కాలనీ, సాయినగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో ఎలాంటి అవినీతి లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారని తెలిపారు. నియోజకవర్గంలో కొత్తపరిశ్రమలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాణ్యం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రజలు గత ప్రభుత్వం..ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించి ఓటు వేయాలని కోరారు. మరోసారి సంక్షేమం.. అభివృద్ధి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని కోరారు. ఎంపీపీ ఉసేన్ బీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, సర్పంచ్ పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర రెడ్డి, పార్టీ నాయకులు చాంద్‌బాషా, సుబ్బరాయుడు, జాకీర్ ఉసేన్, కరుణాకరరెడ్డి, బాబు, ఎల్లాగౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి ఉమామహేశ్వరమ్మ, కుమార్తె మాధవీలతరెడ్డి

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

ఓర్వకల్లు: ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంల్లో ఈ ఏడాది మొత్తం 953 మంది విద్యార్థులు ఐదు కేంద్రాల్లో పరీక్షలు రాశారు. 526 మంది బాలురు, 427 మంది బాలికలు ఉన్నారు. చివరి రోజు జరిగిన సాంఘీకశాస్త్రం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 953 మందికి గాను 937 మంది హాజరయ్యారు. 16 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 47 మందికిగాను 12 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ–2 ఓంకార్‌యాదవ్ తెలిపారు.

సి.బెళగల్‌లో 25 మంది గైర్హాజరు

సి.బెళగల్: మండలంలో చివరి రోజు సోషియల్ పరీక్షకు 25 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ ఆదామ్‌బాష తెలిపారు. కొత్తకోట జెడ్పీ హైస్కూల్లో ఏ సెంటర్‌లో 5 మంది, బీ సెంటర్‌లో 4, ఏపీ మోడల్ స్కూల్లో 6, సి.బెళగల్ జెడ్పీ హైస్కూల్లో 5, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ఐదుగురు ఉన్నట్లు చెప్పారు.

గడివేముల: గడివేముల జెడ్పీహైస్కూల్‌లో 194 మంది, ఏపీ మోడల్‌స్కూల్ 216 మంది పరీక్షలు రాశారు. పరీక్షలు ముగియడంతో ఆనందం వ్యక్తం చేశారు. స్నేహితులకు బాయ్.. బాయ్ చెప్పారు. హాస్టల్ విద్యార్థులు పరీక్షల అనంతరం హుషారుగా ఇళ్లకు పయనమయ్యారు.



గడివేముల జెడ్పీహైస్కూల్ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, సతీష్ సమక్షంలో పార్టీలో చేరుతున్న పోలకల్ వాసులు

సి.బెళగల్: మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం ఆ పార్టీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో 150 ఎస్సీ, బీసీ కుటుంబాలు చేరాయి. గ్రామానికి చెందిన ఏసురత్నం, నాగేష్, హనుమంతు, అనిల్, మద్దిలేటి, ప్రవీణ్, దేవరాజు, ఎల్లప్ప, దానం, అశోక్, నాయకులు నాగరాజు, రాముడు, ఏసేపు, రామకృష్ణ, సోమప్ప, రంగన్న, మద్దిలేటి, తిప్పన్న, దేవదానం, మహేష్, సూరి, నవీన్, రహేష్, మాదన్న, చంద్రశేఖర్, బోయాజు, ఆదిరాజు, సురేష్, ఎర్రన్న, ప్రతాప్, లక్ష్మన్న, కిరణ్, విజయ్, తదితరులకు కోట్ల హర్ష, సతీష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని వారు తెలిపారు.

40వ వార్డులో ఇంటింటి ప్రచారం



ఓటరును అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ సతీమణి స్టెల్లా సతీష్

కర్నూలు (సిటీ): కోడుమూరు నియోజకవర్గానికి చెందిన కర్నూలు అర్బన్ ప్రాంతంలోని 40వ వార్డులో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సతీమణి స్టెల్లా సతీష్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం పరితపించే ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో మీ ఇంట్లో జరిగిన మేలును గుర్తు చేసుకుని ఎమ్మెల్యేగా సతీష్‌కు, ఎంపీగా బీవై రామయ్యకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డి ఉన్నారు.

'ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం'



ఓటర్ల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న పాణ్యం ఆర్వో/జేసీ మౌర్య

కల్లూరు: ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధాన ఆయుధమని పాణ్యం ఆర్వో/జేసీ నారపురెడ్డి మౌర్య అన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ ఆదిత్య పాఠశాల ఆవరణలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ నుంచి చెన్నమ్మ సర్కిల్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. కల్లూరు అర్బన్ పరిధిలోని గుడ్‌షఫర్డ్ స్కూల్, గణేష్‌నగర్, రామచంద్రనగర్, గ్రామీణ ప్రాంతాల్లోని బస్తిపాడు, చిన్నటేకూరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మౌర్య మాట్లాడుతూ.. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటును స్వేచ్ఛగా నచ్చినవారికి వేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఎంఈఓ శ్రీనివాసులు, బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభను విజయవంతం చేద్దాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్

గూడూరు: ఎమ్మిగనూరులో ఈ నెల 29న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కోరారు. బుధవారం గూడూరులోని పీఎస్ అస్లామ్ కాంప్లెక్స్ ఆవరణలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరులో సీఎం వైఎస్ జగన్ మేమంతా సిద్ధం సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ తరలిరావాలని కోరారు. అనంతరం మేమంతా సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ జులుపా ల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్, నంద కిషోర్, టీచర్ కిషోర్, సింగిల్ విండో అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మునుగాల సర్పంచ్ రామాంజనేయులు, నాయకులు జె.ఆబేల్, దుబాయ్ శ్రీను, చనుగొండ్ల దౌల, ప్రవీణ్, యాకూబ్, మల్లి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.